indiavidya.com



# సంగ్రహణాత్మక మూల్యాంకనం

## నమూనా ప్రశ్న పత్రం - ద్వితీయభాష - తెలుగు

| | |
|---|---|
| తరగతి : 10వ | మార్కులు : 80 |
| ద్వితీయ భాష : తెలుగు | సమయం : 3 గం॥ |

## I. చదవడం - అవగాహన చేసుకోవడం. (20 మార్కులు)

**అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

భద్రాచలంలో ఉన్న శ్రీరామ చంద్రుణ్ణి చూడ్డానికి జనం తండోపతండాలుగా రావడం మొదలయింది. అందువల్ల యాత్రికులకు సౌకర్యాలు కలగజెయ్యాల్సిన బాధ్యత తహసీలుదారుగా తనమీద ఉంది. అలాగే ఒక భక్తజన శిఖామణిగా రాముడి ఆలయానికి ఒక గోపురం, పాకారం మండపం గూడ కట్టించి ఆలయాన్ని బాగుచెయ్యాల్సిన అవసరం గూడ ఏర్పడింది. దీనికోసం ఒకనాడు గోపన్న ఆవూళ్ళో రైతులను పిలిపించి ఈ విషయం వాళ్ళకు చెప్పాడు. ఒక మంచి పనిచేద్దాం. మీరు నాతో సహకరించండి. అంటూ గోపన్న ప్రబోధించాడు. ఈ మాటలు విన్న ఊరిజనం అలాగే అని అంగీకరించారు. ఎవరి శక్తి కొద్దీ వారు సహాయం చెయ్యడానికి సిద్ధమయ్యారు. ఆలయ నిర్మాణం మొదలయింది.

1. యాత్రికులకు సౌకర్యాలు ఎందుకు కలగజేయాలి?
2. గోపన్న ఎవరి భక్తుడు?
3. గోపన్న రైతులను ఎందుకు పిలిచాడు?
4. ఆలయ నిర్మాణం ఎక్కడ మొదలయ్యింది?
5. ఎవరి ఆలయం నిర్మిస్తున్నారు?

indiavidya.com

**ఆ) కింది పేరాను చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5×1=5**

ఒక్కొక్కటే తీసి చూశాను. 'మీ పాఠం చాలా బాగుంటుంది. మంచిగా అర్థమౌతుంది. కానీ, తాగి రోడ్ మీద ఊగడం నచ్చలేదు సార్"... మీరంటే మాకిష్టం కానీ అమ్మాయిలను కామెంట్ చేయకండి సార్...' 'ఇతర ఉపాధ్యాయులను గురించి చెడుగా మాట్లాడకండి సార్',,, 'మీరంటే నాకు చాలా అభిమానం కానీ, మీ చూపులు నచ్చలేదు సార్, మీకు ఆడపిల్లలు లేరా...

1. పై పేరా దేంట్లోది?
2. పై పేరాలోని విషయాలను ఎవరు రాశారు?
3. పై పేరా ద్వారా ఎవరి ప్రవర్తన బాగోలేదు?
4. ఎవరిని కామెంట్ చేయకూడదు?
5. ఉపాధ్యాయుని పాఠం చెప్పేతీరు బాగుందా? ప్రవర్తన బాగుందా?

indiavidya.com

indiavidya.com



ఇ) **కింది పద్యాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1=5**

నలుగురు పలికెడి పలుకులె
చెలగును భువిమీద నెపుడు ఒలుగుల వెలుగై
పలికిన నొక్కడు నొప్పదు
తెలిసియు దానిని మసలరి! తెలివిగ భువిలో!

1. ఎవరి మాటకు విలువ ఉంటుంది?
2. ఒక్కని మాటకు ఎందుకు విలువ ఉండదు?
3. 'నలుగురు పలికిన పలుకులు' – అంటే అర్థమేమిటి?
4. తెలివైన పని ఏది?
5. పై పద్యానికి తగిన పేరు పెట్టండి.

ఈ) **కింది పద్యానికి భావం రాయండి.** **1×5=5**

పరహితము సేయునెవ్వడు
పరమహితుండగును భూతపంచక విలువకున్
బరహితమె పరమధర్మము
పరహితునకు నెదురులేదు సర్వేందు ముఖీ!

indiavidya.com

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత

### ఎ) స్వీయరచన (30 మార్కులు)

అ) **కింది ప్రశ్నలకు 4 లేక 5 వాక్యాల్లో జవాబులు రాయండి.** **4×3=12**

1. 'కలువ కనుమూసింది – కమలమ్ముమురిసింది' అంటే మీరేంగ్రహించారు?
2. తరిగొండ వెంగమాంబ గురించి రాయండి.
3. 'మూడు మెతుకులకంటె ముట్టదు' – ఈ వాక్యం ఏ సందర్భంలోనిది?
4. 'కూరువంజి' గురించి మీ సొంత మాటలలో రాయండి.

ఆ) **కింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో జవాబులు రాయండి.** **3×6=18**

1. మనిషీ! మనిషీ! గేయ సారాంశం రాయండి.

(లేదా)

మహాత్ముల మనస్సులు ఎలా ఉంటాయి?

indiavidya.com

indiavidya.com



2. రాతి బసవన్న ఎవరు? అతని గురించి రాయండి.

(లేదా)

'జీవితం అశాశ్వతం, కానీ, కీర్తి ఉన్నదే అది శాశ్వతం' అంటే ఏమిటి? దానిని సంజయ 'రాయభారం' పాఠ్య విషయం ఆధారంగా సమర్థించండి.

3. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి సినీ జీవితం గురించి రాయండి.

(లేదా)

రామదాసును ఖైదు చేయడం సమంజసమా! కాదా! ఎందుకు?

**బి) సృజనాత్మక వ్యక్తీకరణ (10 మార్కులు)**

**అ) కింది వానిలో ఒకదానికి సమాధానం రాయండి.** **1×5=5**

1. పరహితము మంచిది అని తెలిపే ఒక కథను రాయండి.
2. చంద్రోదయాన్ని వర్ణిస్తూ ఒక కవిత రాయండి.

**ఆ) కింది వానిలో ఒక లేఖ రాయండి.** **1×5=5**

1. ఆటల ప్రయోజనం గూర్చి మిత్రునకు లేఖ రాయండి.
2. మీ గ్రా సమస్యల గూర్చి పత్రికకు లేఖ రాయండి.

indiavidya.com

## III. భాషాంశాలు

**ఎ) పదజాలం (10 మార్కులు)**

**అ) కింది వాక్యాలలో ప్రకృతి, వికృతి పదాలను గుర్తించి రాయండి.** **10×1=10**

1. ఎవరి ధర్మం వారు నిర్వర్తించాలి. మన దమ్మమే మనను కాపాడుతుంది.
2. విద్యను మించిన సంపద లేదు. విద్దెను నిర్లక్ష్యం చేయకు.

(పై రెండిటిలోని ప్రకృతి - వికృతులను గుర్తించండి.)

**ఆ) కింది వాక్యాలలో గీతగీసిన పదాల అర్థం రాయండి.**

3. <u>అఘము</u> చేయరాదు - అర్థంరాసి, సొంతవాక్యం రాయండి.
4. ఎంతటి <u>క్లేశము</u> నైనా ఓర్పుతో అధిగమించాలి.

**ఇ) కింది వాక్యాలలో గీతగీసిన పదాల నానార్థాలు రాయండి.**

5. పక్షి తన <u>పక్షము</u> లు <u>పక్షము</u> రోజుల నుండి నొప్పిగా ఉండుటచే దక్షిణ <u>పక్షము</u> నకు ఎగురలేకుండెను.
6. <u>రాజు</u> రాత్రిని ప్రకాశింపచేయును. <u>రాజు</u> పాలన బాగుండాలి.

indiavidya.com

indiavidya.com



**ఈ) కింది పదాలకు పర్యాయపదాలు రాయండి.**

7. దిశ : ________________

8. విలువ : ________________

**ఉ) కింది వాక్యాలలో గీతగీసిన పదాలకు వ్యుత్పత్తి అర్థాలు రాయండి.**

9. <u>మునికి</u> తపస్సే కాలక్షేపం – వ్యుత్పత్త్యర్థం రాయండి.

10. వాలి తమ్ముడు <u>సుగ్రీవుడు</u> – వ్యుత్పత్త్యర్థం రాయండి.

## బి) వ్యాకరణాంశాలు (10 మార్కులు)

**అ) కింది బహుళైచ్ఛిక ప్రశ్నలలో సరైన సమాధానాన్ని గుర్తించండి.** **5×1=5**

1. మంచి వారికి మంచి మిత్రులు – విభక్తి పేరు? ( )

   a) తృతీయ b) షష్ఠీ c) సప్తమి

2. 'ఎవ్విధం' దీని సంధి పేరు? ( )

   a) సవర్ణదీర్ఘసంధి b) ఆమ్రేడితసంధి c) త్రికసంధి

3. యణాదేశసంధికి ఉదాహరణ ( )

   a) అత్యుత్సాహం b) అమితోత్సాహం c) ఉత్సాహం

4. నాయిల్లు ఏసమాసం? ( )

   a) తృతీయా తత్పురుష b) షష్ఠీ తత్పురుష c) నఞ్ తత్పురుష

5. ఉత్పలమాలలో ప్రతి పాదంలోని గణాలేవి? ( )

   a) నజభజజజర b) మసజసతతగ c) భరనభభరవ

**ఆ) కింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **5×1=5**

1. కవిత పుస్తకం రాసింది – కర్మణి వాక్యంగా మార్చి రాయండి.

2. చదువులు చదవాలి.<br>తెలివీ పెరగాలి.<br>కలిమీ బలిమీ నిలవాలి. – దీనిలో ఏ అలంకారం ఉంది?

3. అమ్మా! అమ్మమ్మ, మమ్మ, రమ్మంది – దీనిలో ఏ అలంకారం ఉంది?

4. నేను పుస్తకం చదివాను – ఇది ఏ పురుషకథనంలో ఉంది?

5. నాచేత పాఠం చదవబడింది – కర్తరి వాక్యంగా మార్చండి.

indiavidya.com